క్లుప్తంగా

డ్రెయినేజీ నిర్మాణ పనులు



బాప్టిస్ట్‌పేటలో డ్రెయినేజీ నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న జగదీష్

ఏలూరు టౌన్: ఏలూరు వన్‌టౌన్ 18వ డివిజన్‌లో ఇప్పటికే నాలుగు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించగా, మంగళవారం బాప్టిస్ట్‌పేటలో పక్కా డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టారు. సుమారుగా రూ.40 లక్షలతో చేపట్టిన ఈ పనులను కార్పొరేటర్ ఇనపనూరి కేదారేశ్వరి, ఇన్‌చార్జి ఇనపనూరి జగదీష్ పర్యవేక్షిస్తున్నారు. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో అనేక అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి.

సప్పా భారతికి అవార్డు



భారతికి అవార్డు ప్రదానం చేస్తున్న పీస్ కౌన్సిల్ ప్రతినిధులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన హరికథా కళాకారిణి సప్పా భారతి భాగవతారిణికి భారత కళారత్న అవార్డు లభించింది. హరికథ కళలో భారతి చేస్తోన్న విశేష సేవలను గుర్తించి ఆమెకు అవార్డుతో పాటు, గౌరవ డాక్టరేట్‌ను జర్మనీకి చెందిన యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ సంస్థ ప్రకటించింది. గత నెల 22న పాండిచ్చేరిలో నిర్వహించిన సంస్కృత ఏన్షియంట్ యోగా యూనివర్సిటీ (ఎస్ఏవైయూ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమెకు డాక్టరేట్‌తో పాటు అవార్డును అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతిని నగరానికి చెందిన వివిధ సాంస్కృతిక, కళా సంస్థలు, పలువురు కళాకారులు ప్రత్యేకంగా అభినందించారు.

దారయ్య ఎంపిక హర్షణీయం

ఏలూరు (టూటౌన్): ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా వేలేరుపాడుకు చెందిన కారం దారయ్య ఎంపిక హర్షణీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ మంగళవారం తెలిపారు. గిరిజనుల సమస్యలు గుర్తించి అటవీ బంజరు, పోడు భూములు గిరిజనులకు దక్కించే ప్రయత్నంలో రెండు దశాబ్దాలుగా పోరాడుతున్న వ్యక్తిగా దారయ్య గుర్తింపు పొందారన్నారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను అదానికి కట్టబెట్టుడానికి కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇందులో భాగంగానే మణిపూర్ అల్లర్ల సృష్టి అన్నారు. గిరిజన సమాఖ్య బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి దారయ్య కృషి చేయాలని ప్రభాకర్ కోరారు.

3న కొబ్బరి రైతుల జిల్లా సమావేశం

ఏలూరు (టూటౌన్): కొబ్బరి రైతుల ఏలూరు జిల్లా సమావేశం ఈనెల 3న ఏలూరులో నిర్వహించనున్నట్టు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు పవరుపేటలోని డాక్టర్ చెన్నకేశవుల రంగారావు వీధిలోని రైతు సంఘం జిల్లా కార్యాలయం హాలులో సమావేశం నిర్వహిస్తామన్నారు. నాఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయలకు కనీస ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే కొఠారు పరామర్శ

దెందులూరు: కొల్లి కాంతమ్మకు మెరుగైన వైద్య సేవలందించి త్వరితగతిన ఆరోగ్యం కోలుకునేలా చూడాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కోరారు. మంగళవారం ఏలూరు ఆయుష్ వైద్యశాలలో పెదవేగి మండల పెదకడిమి గ్రామానికి చెందిన కొల్లి కాంతమ్మ ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించినవారిలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాదరావు, దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, కాంతమ్మ కుటుంబ సభ్యులు ఉన్నారు.

పథకాలతో ఫలిస్తున్న పేదల కలలు

- సత్రంపాడులో ఇళ్ల స్థల పట్టాలు, రేషన్‌కార్డుల పంపిణీ
- డిప్యూటీ మేయర్ సుధీరబాబు



మహిళకు ఇళ్ల స్థల పట్టా అందిస్తున్న డిప్యూటి మేయర్ సుధీరబాబు

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో పేదల కలలు ఫలించాయని ఏలూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు అన్నారు. మంగళవారం సత్రంపాడు 2వ సచివాలయ పరిధిలో పేదలకు 30 మంది పేదలకు ఇళ్ల స్థల పట్టాలు, మరో 20 మందికి రేషన్‌కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని కృషితో నియోజకవర్గంలో 30 వేల మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ యజ్ఞంలా సాగిందని కొనియాడారు. ఇందుకోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి కొమడవోలు, లక్ష్మీపురం, కొమడవోలు గ్రామాల పరిధిలో సుమారు 650 ఎకరాల భూమిని సేకరించిందన్నారు. ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మెరక పనులు చేసి రోడ్లు కేటాయించారని చెప్పారు. ట్రాన్స్‌కో అధికారులు ప్రతి కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్లు, వందలాది స్తంభాలు పాతి పేదలకు ఉచితంగా కనక్షన్ ఇస్తున్నారని వివరించారు. ఆళ్లనాని సారథ్యంలో జగనన్న కాలనీలు మోడల్ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయని ఆకాంక్షించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజుల్లో స్థలం మంజూరు చేయడం గొప్ప పరిణామమని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అనిల్‌కుమార్, కుటుంబరావు, మందపాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే పేదలకు మేలు

ఏలూరు టౌన్: రాష్ట్రంలో పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మేలు జరుగుతోందని ఏలూరు 46వ డివిజన్ కార్పొరేటర్ ఆయేషా సుల్తానా రియాజ్ అన్నారు. డివిజన్‌లోని 19వ సచివాలయంలో మంగళవారం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నవరత్నాల పథకాలు అందిస్తూ పేదలను ఆదుకుంటున్నారని ఆమె తెలిపారు. గతంలో రేషన్‌కార్డులు కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని, నేడు సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో అర్హులకు రేషన్‌కార్డులు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు ఇలా ఏది కావాలన్నా అందిస్తున్నామని వివరించారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పారదర్శకంగా నేరుగా అర్హులకు పథకాలు అందుతున్నాయని ఆయేషా తెలిపారు.



2వ డివిజన్‌లో పట్టాలు, రేషన్‌కార్డులు అందుకున్న లబ్ధిదారులు



సచివాలయంలో రేషన్ కార్డు అందిస్తున్న కార్పొరేటర్ ఆయేషా సుల్తాన్

మళ్లీ జగన్ సీఎం కావాలి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల పేదలు ఆర్థికంగా బలపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఎస్సీ, బీసీ, ఓసీతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతోంది. సీఎం ఆదేశాలను ఎమ్మెల్యే ఆళ్లనాని పక్కాగా అమలు చేస్తున్నారు. పేదల కోసం నాని జగనన్నకాలనీల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రజలు మళ్లీ నాని ఎమ్మెల్యే గెలిపించుకుని, సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగించుకోవాలి.

– అనిల్‌కుమార్, ఆదర్శనగర్ వాసి

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ఆళ్ల నాని ఏలూరు నగరాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి బాట పట్టించారు. ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చారు. ప్రజల కోరిక మేరకు ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మిస్తున్నారు. వన్‌టౌన్ ఏరియాలో పక్కా డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో రోడ్లన్నీ అభివృద్ధి చేశారు. అనేక చోట్ల సెంటర్ లైట్స్ ఏర్పాటుచేశారు. 50 డివిజన్స్‌లో పక్కా సచివాలయ భవనాలు ఏర్పాటు చేశారు.

– కుటుంబరావు, సత్రంపాడువాసి

ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ల అందజేత



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సురేష్

ఏలూరు (టూటౌన్): కొత్తూరు జూట్ మిల్లులో ఆరు నెలలు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన కైకలూరు వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జూట్‌మిల్లు హెచ్ఆర్ మేనేజర్ ఎస్ఏ సురేష్ ఆకాంక్షించారు. విద్యతోనే మన భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. క్రమశిక్షణతో కష్టపడి మంచి ఉన్నత స్థితికి విద్యార్థులు చేరుకోవాలని ఆయన కోరారు. కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు బి.జగన్మోహనరావు తమ కళాశాల తరుపున కొత్తూరుజూట్ మిల్లు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ఏలూరు (టూటౌన్): మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు కోరారు. స్థానిక నగరపాలక సంస్థ ఎదుట మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షుడు బి.సోమయ్య, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మతోన్మాద దాడులను ఆపాలి



ధర్నా చేస్తున్న కార్మికులు,నాయకులు



మణిపూర్ ఘటనలను నిరసిస్తున్న క్రైస్తవులు

ఏలూరు (టూటౌన్): మణిపూర్‌లో మైతేయి తెగ ముసుగులో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ సాగిస్తోన్న మతోన్మాద దాడులను అరికట్టాలని న్యూడెమోక్రసీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులు బద్దా వెంకట్రావు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో దాడులకు నిరసనగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో స్థానిక వన్‌టౌన్ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ తరతరాలుగా కలిసిమెలిసి జీవిస్తోన్న మైతేయి, కుకీ, నాగాల మధ్య మత చిచ్చు రగిలించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్న కేంద్రంలోని మోదీ, షా సర్కార్, మణిపూర్ రాష్ట్రంలోని బీరేన్ సర్కార్లు ప్రధాన దోషులని ఆరోపించారు. దాడులపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తొలుత కూరగాయల మార్కెట్ కార్యాలయం వద్ద నుంచి ఎస్ఎస్ మార్కెట్, బిర్లాభవన్ సెంటర్ మీదుగా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం.అప్పారావు, దూళ్ల వీరనాయుడు, గుసుపూడి నాగేశ్వరరావు, అన్నవరం, బి.వీరభద్రం, రంగాల నూకరాజు, రంగాల అప్పారావు, కట్టా వెంకటేశ్వరరావు, సందక అప్పారావు, పి.మురళి, చేకూరు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులు శాంతి ర్యాలీ

ఏలూరు రూరల్: మణిపూర్‌లో అల్లర్లు, దాడులను నిరసిస్తూ మంగళవారం క్రైస్తవ సంఘాల ప్రతినిధులు రెవరెండ్ వి.సుజీవరాజు, ఎంఐ ప్రసాద్, బి.ఆదాము, మధు తదితరుల ఆధ్వర్యంలో క్రైస్తవులు తెల్లటి దుస్తులు ధరించి శాంతి ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు చెట్టున్నపాడు గ్రామం నుంచి పైడచింతపాడు, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక మీదుగా గుడివాకలంక వరకు ర్యాలీ కొనసాగింది. మణిపూర్‌లో శాంతి నెలకొనాలి, క్రైస్తవుల పైనా, చర్చిలపైనా దాడులను అరికట్టాలంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. మణిపూర్ ఘటనలకు బాధ్యులయిని వారిని కఠినంగా శిక్షించాలని, ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉత్తర్వుల అమలు కోరుతూ వినతి



హరిప్రసాద్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): వేయింగ్ మెషీన్ స్టాంపింగ్ ఫీజు నిమిత్తం సివిల్ సప్లయి కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు తలారి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉదయ ఈశ్వరరావు కోరారు. ఈమేరకు రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కమిషనర్ డీవీ హరిప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జీఓ ప్రకారం రూ.300 ఫీజుతో స్టాంపింగ్ వేసి రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వి.ప్రశాంత్ కుమార్, రేషన్ డీలర్ల సంఘం నూజివీడు, కైకలూరు, పెదవేగి, పెదపాడు అధ్యక్షులు కొలుసు లక్ష్మణరావు, గిరి సత్యనారాయణ, వీరవల్లి నాగరాజు, నూకల కిషోర్, ముదినేపల్లి అధ్యక్ష కార్యదర్శులు బి.కోటేశ్వరరావు, లక్కోజీ, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కేఎస్‌వీ ప్రసాద్, పి.వెంకటేశ్వరనాయక్, జిల్లా కోశాధికారి కాగిత నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు యు.జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

3న సర్వసభ్య సమావేశం

దెందులూరు: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అధ్యక్షతన 3న జరుగుతుందని ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశంలో ఎంపీటీసీలు, అన్ని శాఖల మండలాధికారులు విధిగా హాజరుకావాలని అధికారులు వారి శాఖకు సంబంధించి పూర్తి సమాచారంతో రావాలన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ఏలూరు (టూటౌన్): చింతలపూడి పారిశుధ్య కార్మికులకు అదనంగా ఔట్‌సోర్సింగ్ పోస్టులు మరో 19 కలపాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చింతలపూడిలో 50 మందికిపైగా ఆప్కాస్ కార్మికులుగా తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినా 30 మంది కార్మికులను మాత్రమే విధుల్లోకి తీసుకున్నట్టు పేర్కొన్నారు. మిగతావారిని విధుల్లోకి తీసుకోలేదని తెలిపారు. దీనిపై విచారణ చేసి మిగిలిన వారినీ విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బయ్యారపు రాజేశ్వరరావు,నమ్మిన లక్ష్మి, ఉభయగోదావరి జిల్లాల ఇన్‌చార్జి కాశీ కృష్ణ, ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక పథకాలు

- రూ.210 కోట్లతో దివ్యాంగులకు త్రిచక్ర మోటార్ వాహనాలు
- దివ్యాంగుల వయోవృద్ధుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఇంతియాజ్



దెందులూరులో విభిన్న ప్రతిభావంతుల త్రిచక్ర మోటార్ వాహనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఇంతియాజ్

దెందులూరు: ప్రజలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు విభిన్న ప్రతిభావంతులకు సైతం తారతమ్యం లేకుండా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 210 కోట్లతో 175 నియోజకవర్గాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1,550 త్రిచక్ర మోటార్ వాహనాలను మంజూరు చేశారని, వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్టు విభిన్న ప్రతిభావంతుల వృద్ధుల సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఇంతియాజ్ అన్నారు. మంగళవారం దెందులూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అధ్యక్షతన దెందులూరు నియోజకవర్గస్థాయి విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర మోటార్ వాహనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర మోటార్ వాహనాల పంపిణీ, పెన్షన్‌తో పాటు వారి జీవన విధానం, భద్రత, అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 10 మంది లబ్ధిదారులకు వాహనాలను పంపిణీ చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో త్రిచక్ర మోటార్ వాహనాలు ఇవ్వాల్సిన వారికి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల అందరి తరపున సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మరోసారి దెందులూరు నియోజకవర్గంలో ఘన విజయం సాధించడం, మంత్రి కావడం తథ్యమన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ అబ్బయ్యచౌదరికి పూర్తి సహాయ సహకారాలు, మద్దతు ప్రకటించాలని కోరారు. అనంతరం కార్పొరేషన్ ఇంతియాజ్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, వైస్ చైర్మన్ పీ.విజయ్‌బాబు, ఎఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, జెడ్పీటీసీలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, మండలి సరస్వతి కొండలరావు, ఎంపీపీలు బొమ్మనబోయిన సుమలత, బత్తుల రత్నకుమారి, తాతా రమ్యశ్రీ, పెన్మెత్స శ్రీనివాసరాజు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు, పార్టీ జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు, కొంగర రత్నకుమార్ అబ్బాస్, పిళ్లెం శ్యాం తంబి, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, సర్పంచ్ తోట ఏసమ్మ, ఎంపీటీసీలు పులిపాటి ఆనంద్, తోట విజయకుమారి, తాళ్యూరి నాగరాజు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్‌ఏలను ప్రభుత్వం ఆదుకోవాలి

పెదవేగి : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి ప్రభుత్వం ఆదుకోవాలని వీఆర్‌ఏల జిల్లా సంఘం కోశాధికారి టీ గంగాధర్ రావు కోరారు. వీఆర్‌ఏల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈనెల 7, 8 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నా చేయడానికి పెదవేగి మండలం వీఆర్‌ఏల సంఘం సంఘీభావం తెలుపుతున్నామని చెప్పారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల వీఆర్‌ఏలతో సమావేశం నిర్వహించారు. వీఆర్‌ఏల రాష్ట్ర సంఘానికి తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. ఈనెల 25న అమరావతిలో చేపట్టబోయే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి మేము మా సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌ఏల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు పి రామకృష్ణ, ట్రెజరర్ జయ రామకృష్ణ, షకీలా, రమేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	30
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	36
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	30

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	22
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	20
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	20
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	30
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	22
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	36
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	రద్దు
ఏలూరు -తిరుపతి	16.00	4830	30
ఏలూరు -తిరుపతి	16.00	4830	30
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	08.00	4794	32

'ఆడుకుందాం ఆంధ్ర' క్రీడల రిజిస్ట్రేషన్లు ప్రారంభం

దెందులూరు: మండల పరిధిలో ఆడుకుందాం ఆంధ్ర క్రీడలకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి తెలిపారు.17 ఏళ్ల నిండిన యువతీ యువకులు గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రికెట్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మండలంలోని గ్రామ శివారు ప్రాంతంలోని 17 ఏళ్ల నిండిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

నేడు ఆయిల్‌పామ్ మెగా మేళా

పెదవేగి : ఆయిల్‌పామ్ మెగామేళా బుధవారం నిర్వహిస్తున్నట్లు మండల ఉద్యానశాఖ అధికారిణి ఎం రత్నమాల చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్, ఆయిల్ పామ్ మెగా మేళా పెదవేగి మండలం గార్లమడుగు పంచాయతీ పరిధిలో మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మొక్కలు నాటి కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఐక్య పోరాటం



రాయన్నపాలెంలో ఎస్సీవర్గీకరణ సాధన కోసం నినాదాలు చేస్తున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నేతలు

పెదవేగి : మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ సాధనకు ఐక్య పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పెదవేగి మండలం ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు జొన్నకూటి జాన్ మాదిగ పిలుపునిచ్చారు. పెదవేగి మండలం రాయన్నపాలెంలో హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమ కార్యచరణపై జాన్‌మాదిగ ఆధ్వర్యంలో చర్చించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. మాదిగల జీవితాల్లో వెలుగులు నింపాలంటే వర్గీకరణ ఒక్కటే మార్గమని, ఇప్పటి వరకు ఒక వర్గానికే లబ్ధి చేకూరుతోందని అన్నారు. తండ్రి ఆస్తిని బిడ్డలు కలిసికట్టుగా పంచుకోవాలే తప్ప ఇలా అన్యాయం చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. సోదరులంతా ఐక్యతతో పోరాడి మాదిగల హక్కును కాపాడుకోవాలని జాన్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగాల శేఖర్ మాదిగ, దెందులూరు నియోజకవర్గ ఎంఆర్‌పీఎస్‌కో ఇంచార్జ్ యర్రా ఆనంద్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ యువసేన యర్రా రఘు మాదిగ, ఎంఎస్‌పీ దెందులూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దాల తిరుపతిరావు, మండల అధ్యక్షుడు మికయేలు, ఉప్పులూరి ఎలీషా, డప్పుకళాకారుల బృందంచ గ్రామస్తులు పాల్గొన్నారు.